


## పంటల కొనుగోలు సాఫీగా జరగాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 13 మే, 2026 | పేజీలు :08





# కొనుగోళ్ల లక్ష్యం పూర్తి చేయాలి

సమస్యలున్న కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందం

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** అధికారులు సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా అన్ని కేంద్రాల్లో నూరు శాతం టార్పాలిన్ ఉండాలని ఆదేశించారు. అత్యధికంగా ధాన్యం సేకరించాల్సిన కేంద్రాల సమీపంలో తాత్కాలిక స్టోరేజీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ వేగం పెంచాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఏడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో ధాన్యం సేకరణకు వస్తే జిల్లాలో ధాన్యం నిల్వచేసేందుకు అదనపు నిల్వ కేంద్రాలను గుర్తించాలన్నారు.

**ప్రత్యేక బృందం సంయుక్త పర్యవేక్షణ**

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రతి కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల, రెవిన్యూ, పోలీస్, రవాణా శాఖల అధికారులతో పాటు ప్రత్యేక అధికారి ఈ బృందంలో ఉంటారని తెలిపారు. ఈ బృందం సభ్యులు ప్రతి రోజు కొనుగోలు కేంద్రంలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్డీవో రమేష్ బాబు, పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు

తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించాల్సిందే

కోర్టు నిర్ణయమే నాకు శిరోధార్యం

కరీంనగర్ ''హిందూ ఏక్తా యాత్ర''లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ''ఏ తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు. నిజానిజాలు కోర్టులు తేలుస్తాయి. తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించాల్సిందే. చట్టం ముందు అందరూ సమానమే. కోర్టు నిర్ణయమే నాకు శిరోధార్యం. చట్టానికి కట్టుబడి ఉన్నా'' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ''సమాజమే నా కుటుంబమని భావించి జీవితమంతా సమాజం కోసమే పనిచేసిన. ఏ ఇంట్లో కష్టమొచ్చినా పెద్ద కొడుకునై అండగా ఉన్నా. కానీ కొడుకుకు టైమివ్వలేకపోయా. జరుగుతున్న పరిణామాలకు తప్పు నాదే. క్షమించండి'' అని తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు. జీవితాంతం నా బాటలోనే తరువాయి 2లో...

## రైస్ మిల్లులలో కలెక్టర్ తనిఖీలు



## ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




కలెక్టర్ ఇలా త్రిపాఠి

## అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం



## తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడు

(మొదటిపేజీ తరువాయి)

నడిచిన నా భార్య కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా చేతనై నంత సాయం చేసిందని, ఈరోజు కన్న పేగునే క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తాను భయపడేది లేదని స్పష్టం చేసిన బండి సంజయ్ "నన్ను కెలి కారు. నా కుటుంబానికి నిప్పంటించారు. ఆ నిప్పుతోనే అవినీతి, కుట్రలు చేసే వాళ్ల సామ్రాజ్యాన్ని దహించి వేస్తా. అవినీతి గడీలను బద్దలు కొడతా"అని అన్నారు. హను మాన్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో మంగళవారంసాయంత్రం కరీంన గర్ లోని వైశ్యాభవన్ నుండి "హిందూ ఏక్తా యాత్ర" ప్రారంభమైంది. హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి ఏక్తా యాత్రకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేలాది మంది ఈ యాత్రకు తరలివచ్చారు. వేలాది మంది కాషాయ శ్రేణు లతో కరీంనగర్ జన సంద్రమైంది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ ఉద్వేగ భరిత ప్రసంగం చేశారు. కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్.. హిందువుల ఐక్యతను చాటేందుకే 16 ఏళ్లుగా హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నానని, జై శ్రీరాం అనే నినాదమే హిందూ ధర్మాన్ని కాపాడుతుం దని, హిందూ సమాజానికి ఆపదొస్తే జై శ్రీరాం నినాదంతో తెగించి కొట్లాడతానని అన్నారు.

చిన్న కార్యకర్తగా మొదలైన ప్రస్థానంలో జీవిత మంతా కష్టాలు, బాధలేనని, బాధలను చూసి భయపడి పారిపోయేటోడ్ని కాదని అన్నారు. సమాజమే నా ఇల్లు అనుకున్న. హార్ట్‌లో స్టంట్ ఉన్నా హార్ట్ ఫుల్‌గా 1600 కి.మీలు నడిచిన. తెలంగాణ ప్రజల కష్టాలను పంచుకు న్నాని, నాటి పాలకులు నాపై రాళ్ల దాడి చేసినా, 109 కేసులు పెట్టి జైలుకు పంపినా భయపడలేదన్నారు. ఏ హిందువుకు ఆపదొచ్చినా అండగా ఉన్నా. మీ ఇంట్లో పెద్ద కొడుకునై టైమంతా సమాజానికే ఇచ్చానని, నా కొడుకుకు టైమియ్యలేకపోయానని అన్నారు. నా కొడుకును క్రిమిన ల్‌గా చూపే ప్రయత్నం చేస్తున్నారని, ఏ తప్పు చేయలేదని నా కొడుకు చెబుతున్నాడని, అయినా నా కొడుకును నేను సమర్థించడం లేదని, చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తానని, కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తానని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం కార్యాల యంలో మంగళవారం చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఎజెండాలోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు అంశాలను ఆమోదించినట్లు కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సర ఫరా, మౌలిక వసతుల కల్పన ఇతర సమ స్యలపై చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కమిషనర్ ఎం.శ్రీని వాసరావు, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందడుగు...

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి లక్ష్యా లను సాధించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఏర్పాటుచే సిన పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యా ర్థుల ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ, పదవ తరగతిలో ఫెయిల్ అయి నంత మాత్రాన నిరాశ నిస్పృహలకు లోను కావొద్దని, నేను కూడా పదవతరగతి పరీ క్షలో రెండు సబ్జెక్టులు తప్పానని, ఉపాధ్యా యుల ప్రోద్బలంతో, ఆత్మవిశ్వాసంతో మళ్లీ పాస్ అయి, ఈ రోజు జనాలు అందరూ మెచ్చే వైద్యుడిగా, శాసనసభ్యు డిగా మీ ముందున్నానని తెలుపుతూ, పిల్ల లందరూ ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయా సబ్జెక్టుల్లో ఉన్న మెళకువలు నేర్చు కొని, ఆత్మవిశ్వాసంతో పదవ తరగతి పరీ క్షలు రాసి పాస్ అయి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇట్టి శిక్షణా కార్యక్రమం పదవతర గతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పిల్లలం దరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ, జగిత్యాల గ్రామీణ మండల విద్యాధికారి గంగాధర్, ధరూర్ క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## పంటల కొనుగోలు సాఫీగా జరగాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** వరి పంటల కొనుగోలు సాఫీగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సిఎంతో జరిగిన విసిలో కలెక్టర్ పాల్గొన్నారు. వీసి అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొక్కజొన్న, వరి పంటల కొనుగోలు సాఫీగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. కొను గోలు కేంద్రాల నుంచి అన్‌లోడిగ్ పాయింట్‌లు దగ్గర్లో ఉంటే ట్రాక్టర్ల ద్వారా ధాన్యం సంచులు తరలించే విధంగా చూడాలన్నారు. ఈ వీసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీ, రత్నకళ్యాణి, పౌరసరఫరాల అధి కారి, మేనేజర్‌లు రాజేందర్, సుధాకర్, డి.ఎం. మార్క్ ఫెడ్ మహేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డి.ఆర్డీ.ఓ విజ యలక్ష్మీ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునిప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పదవ తరగతిలో వివిధ సబ్జెక్టు లలో ఫెయిలైన వారికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో రెమిడియల్ క్యాంప్ పేరిట ప్రత్యేక శిక్షణ తరగతు లను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతోనూ భేటీ అయ్యారు. ఒకటి, రెండు సబ్జెక్టులలో తప్పిపోయి నంత మాత్రాన అనవసర ఆందోళనకు గురి కావద్దని సూచించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మరో మూడు వారాల వరకు సమయం మిగిలి ఉన్నందున ఏకా గ్రతతో శ్రద్ధగా చదువుకోవాలని శిక్షన తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావలని కలెక్టర్ సూచించారు. తల్లి దండ్రులు కూడా తమ పిల్లలను కల్లడి చేయాలని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం స్మార్ట్ ఫోన్ల విషయంలో కొంత కటువుగా వ్యవహరించాలని సూచించారు. సమ్మర్

**క్యాంప్‌ను సందర్శించిన కలెక్టర్ :**

వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కోసం శంకర్ భవన్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేస్తూ చక్కగా సమాధానాలిచ్చిన చిన్నా రులకు కలెక్టర్ ప్రత్యేకంగా బహుమతులు, చాక్లెట్లు అంద జేశారు. కలెక్టర్ వెంట డీఈఓ అశోక్, ఎంఈఓలు సాయి రెడ్డి, అరవిందగౌడ్, ప్రధానోపాధ్యాయులు సాయన్న ఉన్నారు.

## అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల అర్బన్ రూరల్ మండలంకి చెందిన 61 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను, 89 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ , షాది ముబారక్ పథకంలో భాగంగా మంజూరైన 89 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్దిదారు లకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమా నంగా అమలు అవుతున్నాయన్నారు. ఉచిత కరెంట్, ఫ్రీ బస్సు, సన్నబియ్యంతో పాటు పేద మధ్య తరగతి ప్రజల కల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పన చేస్తామని ,మాజీ మంత్రి వారికి ఉగాది పండుగ బూరెలు తినిపిస్తా అని అన్నారు అని కానీ డబల్ బెడ్ రూం ఇండ్లను పట్టించుకోలేదన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగింది అని మరొక 2వేల ఇండ్లు త్వరలో మంజూరు చేస్తాం అని అన్నారు. జగిత్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్నా అని ప్రజల మద్దతు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు రామ్మోహన్, హకీమ్ నాయకులు బండ శంకర్, గట్టు సతీష్, గిరి నాగభూషణం, బాల ముకుందం ,నక్కల రవీందర్ రెడ్డి ,సురేందర్ రావు, ఎఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, ముస్కు ఎల్లారెడ్డి ,సర్పంచులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘం లో మంగళవారం రాయికల్ పట్టణ మండలా నికి చెందిన 40 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను అలాగే 98 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ పథకం లో భాగంగా మంజూ రైన 98 లక్షల 11వేల రూపాయలు విలువగల చెక్కు లను లబ్దిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభు త్వమని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగా ర్జున, మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు ఎలిగేటి లతిక, పల్లికొండ గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హను మాన్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లతోపాటు నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉచిత ఆన్‌లైన్ ఎంకామ్ ఎంట్రన్స్ కోచింగ్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా విద్యా వారోత్సవాల్లో భాగంగా ఎస్ఆర్ఆర్ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హను మకొండలు తెలంగాణ కామర్స్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వ హించనున్న రాష్ట్రస్థాయి ఉచిత ఆన్‌లైన్ ఎంకామ్ ఎంట్రన్స్ కోచింగ్ ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ తెలిపారు. ఈ ఉచిత కోచింగ్ మే 12 న నుంచి 40 రోజుల వరకు కొనసాగనుంది. ప్రభుత్వ విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక విద్యా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఎంకామ్ ఉచిత ప్రవేశ పరీక్ష కోచింగ్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధా నంలో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన అను భవజ్ఞులైన అధ్యాపకులు, కామర్స్ నిపుణులు పాల్గొని విద్యార్థులకు ఎం.కామ్, పిజి ప్రవేశ పరీక్షకు అవసరమైన కామర్స్ సబ్జెక్ట్ పరి జ్ఞానం, మోడల్ పరీక్షలు, ప్రశ్నాపత్ర విశ్లేషణ, సమయ నిర్వహణ, పరీక్షా వ్యూహాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. కన్వీనర్ డాక్టర్ బూర్ల నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పారక్, కామర్స్ విభాగాధిపతి వైస్ ప్రిన్సిపల్ టి.రాజయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులలో కలెక్టర్ తనిఖీలు

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** జిల్లాలో వరి ధాన్యం సేకరణ,నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం కొడిమ్యాల మండలంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. చెప్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణేష్ ఇండస్ట్రీస్, లక్ష్మీ సరస్వతి ఇండస్ట్రీస్, లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ సాయి ఇండస్ట్రీ స్‌తో పాటు నమిలికొండ గ్రామంలోని నరసింహ, ధరణి దత్త సాయి, చాముండి రైస్ మిల్లులను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు చేరుతున్న వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అన్‌లోడ్ చేసి, లారీలను త్వరితగతిన తిరిగి పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులు, రవాణాదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం దిగుమతి, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచిం చారు. మిల్లుల్లో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం, మిల్లింగ్ సామ ర్థ్యం తదితర అంశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ నిబంధన లకు అనుగుణంగా అన్ని పనులు సక్రమంగా నిర్వహించాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లైస్ డీఎం జితేంద్ర ప్రసాద్, తహసీ ల్దార్ నరేష్,ఆర్ఐ రాజారాం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పసుపు దగ్ధం

### ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు వేడుకోలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషన పల్లి గ్రామంలో విషాదం చోటుచే సుకుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఓ రైతు కష్టార్జితం అగ్నికి ఆహుతైంది. కేష నపల్లి గ్రామానికి చెందిన దూదే కుల హైమత్ అనే రైతు,తాను పండించిన పసుపు పంటను ఆరబెట్టిన తర్వాత ఒకచోట కుప్పగా పోసి నిల్వ ఉంచారు. అయితే, ఆ కుప్ప సమీపంలోనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి నిప్పుర వ్వలు పసుపు కుప్పపై పడ్డాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో కుప్పగా ఉన్న పసుపు అంతా కాలి బూడిదైపోయింది.ఎడాది కాలం పాటు కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో ఆ రైతు కన్నీరుమున్నీరవుతున్నారు.చేతికి వచ్చిన పంట అగ్నిపాలవ డంతో తనకు భారీ నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటు న్నారు.

# పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ అధ్యక్షుడిగా బొంకూరి శంకర్ ఏకగ్రీవం

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటూ



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం ఎన్నికలు మంగళవారం రోజు పెద్దపల్లి సమూహా జిల్లా కార్యాలయాల సముదాయం(IDOC), పెద్దపల్లి ప్రాంగణంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కల్యాణ మండపంలో డి. శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా, రవి కుమార్ సహాయక ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని నామినేషన్ల పరిశీలన అభ్యర్థుల ఎన్నిక అన్నీ ఆసక్తికరంగా సాగిన ఈ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా వరుసగా నాలుగవ సారి బొంకూరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికవగా, ఆయిరెడ్డి సందీప్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, గోపు అనిత అసోసియేట్ అధ్యక్షులుగా, ఎడ్ల కొమురయ్య కోశాధికారిగా ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షులుగా ఏ. శ్రీనివాస్, ఎస్. మహేందర్ రెడ్డి, వి.శ్రీనివాస్, కె.స్వప్న కుమారి, సంయుక్త కార్యదర్శులుగా ఈ.ప్రవీణ్, ఎమ్. శ్రీధర్, బి. రమేష్, పి. సౌమ్య, పబ్లిసిటీ కార్యదర్శి గా డి. నిశాంత్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి. అంజయ్య, ఈ సి మెంబర్లుగా శిల్ప, స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెల్లింపులు మరియు గణాంక అధికారి ప్రభాకర్ , జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్ పాల్గొని నూతనంగా ఎన్నుకైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ నాలుగవ సారి వరుసగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని, ఉద్యోగులు తన భాద్యతను మరింతగా పెంచారని, జిల్లా ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తదుపరి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందీప్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసే నాయకులకు మరియు యువ నాయకులకు అవకాశాలు ఇవ్వడం వలన వారు మరింత భాద్యతగా పనిచేస్తారని, శంకరన్న నాయకత్వంలో జిల్లాలో ఏ కార్యక్రమం తలపెట్టినా అంకితభావంతో పనిచేస్తామని, ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ, ఎల్లప్పుడూ ఉద్యోగాలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అర్బన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రేమ్ సాగర్, కోశాధికారి రామచంద్రం, రామగుండం అధ్యక్షులు జగన్, సుల్తానాబాద్ అధ్యక్షులు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి, మంథని అధ్యక్షులు శంకర్, కార్యదర్శి పవన్ , కోశాధికారి అనిల్ రెడ్డి లతో పాటు వారి కార్యవర్గం మరియు జిల్లా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**టీఎన్జీవో అధ్యక్షుడిగా ఆయనకుఆయనే సాటి :** పెద్దపల్లి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా 2017 నుంచి నేటి వరకు నాలుగు సార్లు ఏకగ్రీవంగా జిల్లాలోని ఉద్యోగులు ఎన్నుకున్నారంటే, అందరివాడు అని పిలవడం ఆయన వ్యక్తిత్వాన్ని, కలుపుగోలు తత్వాన్ని సూచిస్తుంది.పెద్దపల్లి జిల్లాలో మొదటిసారి 2017 ఏప్రిల్ లో జరిగిన టీఎన్జీవో ఎన్నికల్లో జిల్లా టీఎన్జీవో అధ్యక్షులుగా బొంకూరు శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన సారథ్యంలో ఉద్యోగుల సమస్యలపై నేటి వరకు రాజీలేని పోరాటం చేస్తున్నారు. ఫోర్త్ క్లాస్ ఉద్యోగి నుండి గెజిటెడ్ ఉద్యోగి వరకు ఎవరికి ఏ సమస్య వచ్చినా తానున్నానని భరోసా కల్పించడంలో ముందుంటారు. పదవి అనేది అధికారం కాదు అది ఒక బాధ్యతగా భావించే మనస్తత్వం ఉన్న వ్యక్తి బొంకూరు శంకర్. పిఆర్సి అమలు, ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత, వంటి విషయాల్లో ఉద్యోగులకు వెన్నంటి ఉండే వ్యక్తి. ఆయన సేవ దృక్పథం, మానవత్వం,మంచితనం,ఆయన నైజం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో చైర్మన్గా ఉంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముందుంటారు. శాఖ పరంగా ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగులకు,అండగా ఉంటూ, పై స్థాయి అధికారులను కిందిస్థాయి సిబ్బందిని సమన్వయపరచడంలో ఆయనకు ఆయనే చాటి.

# టీ దుకాణాలలో స్మోకింగ్ జోన్లను ఎత్తివేయండి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** టీ షాపులలో సిగరెట్లు తాగడానికి ప్రత్యేకంగా గదులను కేటాయించవద్దని ఎస్సై చంద్రకుమార్ టి షాపుల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పలు టీ షాపులలో స్మోకింగ్ జోన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.యువత చెడు మార్గాలకు దారి తీసే విధంగా సిగరెట్లు పీలుస్తున్నారని తద్వారా యువత ఆరోగ్యం చెడిపోతుందని మత్తుకు బానిసలై చెడు మార్గాలకు దారి తీసే విధంగా ఉన్నటువంటి స్మోకింగ్ రూమ్ లను ఎత్తివేయాలని ఆదేశించారు.ఇకనుండి తరచూ దాడులు నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితుల్లో సపరేట్ గదులు ఏర్పాటు చేసి సిగరెట్లు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం సిగరెట్లు పీల్చుతున్న యువతకు కౌన్సెలింగ్ నిర్వహించారు. యువత చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలే తప్ప ఇలాంటి సిగరెట్ , మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు.ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ బియ్యాని శివకుమార్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ఫయాజ్ తో కలిసి పని ప్రదేశానికి వెళ్లిన ఆయన, పనుల నాణ్యతను కూలీల హాజరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేతనాల చెల్లింపులో గానీ,మస్టర్ల నమోదులో గానీ ఎటువంటి జాప్యం జరగకుండా చూడాల్సని సెక్రెటరీని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూలీల సంక్షేమానికి మా ప్రభుత్వం, పంచాయతీ కట్టుబడి ఉంది.ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశంలో నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. కూలీలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# ఎల్వోసి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన తాడవేన శంకర్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,00,000 ఎల్వోసి మంజూ రు చేయించారు. హైదరాబాద్లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కష్టకాలంలో అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకి, ముత్తారం మం డల నాయకులకు శంకర్ కుటుంబ సభ్యు లు కృ తజ్ఞతలు తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయనికి విరాళం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడివి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ,సినీ గాయకులు కీర్తిశేషులు గోస్కుల కొమురయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గోస్కుల రమేష్ కుటుంబ సభ్యులు ఉదారత చాటుకున్నారు. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి కొమురయ్య కుమారుడు గోస్కుల రమేష్ స్వప్న దంపతులు 20,000 వేల రూపాయల నగదును గౌడ సంఘం నాయకులకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తమ తండ్రి ఆశయాలకు అనుగుణంగా,గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయం అందించడం సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ స ంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు రమేష్ కుటుంబాన్ని అభినందించా రు.

# గ్రామపంచాయతీ పర్మిషన్ రద్దు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం శాలగుండ్లపల్లి చెరువులో అ క్రమంగా సాగుతున్న మట్టి తవ్వకాలపై ప్రజాపక్షం పత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. పూడికతీత పేరుతో జాతీయ రహదారి పనులకు మట్టి తరలిస్తున్న వ్యవహారంలో సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో, గ్రామ పంచాయతీ ఇచ్చిన తాత్కాలిక అనుమతులను ఇరిగేషన్ అధికారులు రద్దు చేసి పనులను నిలిపివేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంత్రి చొరవ



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సౌకర్యాల సమస్యలను మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఈడీతో మాట్లాడడంతో మంత్రి ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన కరెంట్ పోల్స్, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఈడీ వెంకటరమణ, ఏఈ మహేందర్ రెడ్డి, లైన్‌మన్ శ్రీనివాస్ గ్రామంలో పరిశీలన అనంతరం తెలిపారు. అలాగే త్వరితగతిన ఎస్టిమేట్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు విద్యుత్ వెలుగులు అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన రాష్ట్ర మంత్రికి, సంబంధిత అధికారులకు మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బండి సంజయ్ కుమారున్ని ఎందుకు అరెస్టు చేయలేదు..?



**ప్రజాపక్షం/కరీంనగర్ :** బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుంటే.. ఇంత తీవ్రమైన కేసులో ఇప్పటివరకు అరెస్ట్ ఎందుకు చేయలేదని, అతడు పరారీలో ఉన్నాడని చెబుతుంటే, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం, ఐబీ, స్పెషల్ బ్రాంచ్ వంటి వ్యవస్థలు ఏం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు లు ప్రశ్నించారు. ఈ మేరకు కరీంనగర్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సాధారణ వ్యక్తిపై ఇలాంటి కేసు నమోదైతే వెంటనే అరెస్ట్ చేసే పోలీసులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమారుడికి మాత్రం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. పోక్సో వంటి సున్నితమైన కేసులో ప్రత్యేక అధికారిని నియమించడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విధానం ఇతర పోక్సో కేసుల్లోనూ అమలు చేస్తున్నారా? బండి సంజయ్ కుటుంబానికి ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ కేసులో ఏర్పాటు చేసిన సిట్ నిజాలను బయటపెట్టడానికా లేక కేసును బలహీనపరచడానికా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని పేర్కొన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం సమాచారం దాచిపెట్టిన వారిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “హనీ ట్రాప్”గా మలచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రూ.50 వేల రూపాయలు తీసుకెళ్లిందంటూ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా అసలు కేసుని మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

ప్రధాని మోదీ బహిరంగ సభలో “నేను ఫామ్ హౌస్‌లో పడుకునే ఎలుకను కాదు” అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఏ ఘటన జరిగినా దానిని కేసీఆర్‌తో ముడిపెట్టడం బండి సంజయ్ అలవాటుగా మారిందని విమర్శించారు. భవిష్యత్తులో కేసీఆర్ పేరును ఇలాంటి విషయాల్లో లాగొద్దని హెచ్చరించారు. లాగితే నాలిక కోస్తామని హెచ్చరించారు. బండి సంజయ్ నిజంగా తన మాటపై నిలబడాలంటే ముందుగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన కుమారుడికి పూర్తి స్థాయిలో క్లీన్ చిట్ వచ్చే వరకు ఆ పదవిలో కొనసాగకూడదని అన్నారు. నిజాయితీ ఉంటే తన కుమారుడిని వెంటనే పోలీసుల ఎదుట హాజరు పరిచి విచారణకు పూర్తి సహకారం అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీని, బండి సంజయ్‌ను ప్రశ్నించడం కొనసాగిస్తాం” అని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రవిందర్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్య కొనుగోలు కేంద్రంలోని హమాలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌ను పీఏసి ఎస్ సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డా.అనూష, గ్రామ ఉపసర్పంచ్ ఆగునూరి గంగరాజం, వార్డు మెంబర్ సంకోజి శారద చంద్రశేఖర్, రైతు సోదరులు, సెంటరు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్రం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** నీట్ విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ పేర్కొన్నారు. పరీక్ష పత్రాలను లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి లీకేజీలు జరగకుండా ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కష్టపడి చదువుకున్న విద్యార్థులను మోసం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరీక్షలను నిర్లక్ష్యంగా నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక క్షోభకు గురయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష పత్రాలను అమ్ముకుంటూ చదువుకునే విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి పేపర్ లీకేజీలు ఎక్కువగా పెరిగిపోయాయని, స్వయంగా ప్రజాప్రతినిధులే ఈ కుంభకోణానికి పాల్పడడం, ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సేవలకు ఆదర్శం నర్సులు



### ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సేవలకు ఆదర్శం నర్సులని,కోవిడ్ మహమ్మారిని దేశం నుండి తరిమి కొట్టడంలో ప్రధాన పాత్ర పోషించారని మాతా, శిశు జిల్లా ఆస్పత్రి సూపరేండెంట్ డాక్టర్ కృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ సునీల్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,సామాజిక సేవకుడు జి. రాజ్ గోపాల్ చారిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీ బిసీ ఉద్యోగ జేఏ సీ గౌరవ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్లకు పీ ఆర్. సీ. లో 50 శాతంకు పైగా వేతనాలు పెంచాలని,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకి గెజిటెడ్ హోదా కల్పించాలని, రిస్క్ అలవెన్సు ఇవ్వాలని ప్రభుత్వం ను కోరారు.ఈ సందర్భంగా 12 మంది విశిష్ట సేవలు అందిస్తున్న చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ కే. శంకరమ్మ,గ్రేడ్ 2 నర్సింగ్ సూపరెండెంట్లు సీ. హెచ్. ఉమాదేవి, మీర్జా బిపాస,సత్యవతి లను, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు మేరీ కమల,కే. నాగమణి, ఏన్. జాక్వెలిన్, ఆర్. వరలక్ష్మి ,జూనియర్ నర్సింగ్ ఆఫీసర్లు కొండ సునీత, మయూరి,ఎల్. పుష్పలత,ఆర్. అనసూయ లను ఘనంగా సన్మానించి ఫ్లోరెన్స్ నైటింగేల్ పురస్కారాలను సూపరేండెంట్ కృష్ణ మూర్తి, ప్రిన్సిపల్ సునీల్, ఉద్యోగ జేఏసీ నేత హరి అశోక్ కుమార్, ఆర్. ఎం. ఓ. లు శ్రీపతి,నరేష్ ల చేతుల మీదుగా అందజేశారు.సామాజిక సేవకుడు రాజ గోపాల్ మెమోంటోలు అందరజేశారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరేండెంట్లు, నర్సింగ్ అధికారులు,నర్సింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు,మెడికల్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురికి పోటెత్తిన హనుమాన్ భక్తులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి క్షేత్రానికి మంగళవారం పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులు తొలుత పవిత్ర గోదావరి నదిలో స్నానాలాచరించి స్థానిక ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం ముందు బారులు తీరారు. దేవస్థానంలోని అనుబంధ దేవాలయం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు ఉదయం మన్య సూక్తంతో అభిషేకం, షోడశోపచార పూజలు, హారతి నివేదన మంత్రపుష్ప కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణ కాషాయ వర్ణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ డి.కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్, బొజ్జ సంపత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవతోనే నర్సులకు గుర్తింపు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** నర్సులు తమ వృత్తిని ఉద్యోగంగా కాకుండా సేవగా భావించినప్పుడే గుర్తింపు వస్తుందని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. వరల్డ్ నర్సింగ్ డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ శ్రీలక్ష్మి కేక్ కట్ చేసి మాట్లాడారు. ఆరోగ్య వ్యవస్థలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైందని చెప్పారు. రోగుల సేవలో నర్సులు చూపే అంకితభావం, సహనం, మానవత్వం, హాస్పిటల్‌కు మంచి పేరు తీసుకువస్తాయని పేర్కొన్నారు. వైద్యులు చికిత్స అందిస్తే ఆ చికిత్సను రోగికి సమర్ధవంతంగా అందించే బాధ్యత నర్సులదేనని తెలిపారు. ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిగా భావించి సేవలు అందించినప్పుడే నర్సింగ్ వృత్తికి మరింత గౌరవం పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అనంతరం నర్సింగ్ సిబ్బందికి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినయ్, డాక్టర్ అనీష్, డాక్టర్ లోకేష్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నయన, డాక్టర్ తాహా, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ లావణ్య, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్, సిఎస్‌వో గౌస్‌బాబా పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల తాసిల్దార్ ఇటీవలే నూతన బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో రామ్ చందర్ ను మండల రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు డప్పుల నరసయ్య, గౌరవ అధ్యక్షుడు ముద్దం ప్రకాష్, డీలర్లు లలిత,ప్రవళిక ,వెంకటేష్ ,గంగాధర్ తదితరున్నారు.

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్‌పై ఆరోపణలు అవాస్తవం

### దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సిరిసిల్ల చంద్ర

**ప్రజాపక్షం/మానకొండూర్ :** మండలంలోని పచ్చునూర్ గ్రామ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కూరాకుల పోచాలు, గ్రామ కారోబార్ కూరాకుల శ్రీనివాస్‌పై గ్రామానికి చెందిన కొందరు అసత్యపు ఆరోపణలు చేయడం అవాస్తవమని దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సిరిసిల్ల చంద్రయ్య అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో పచ్చునూర్ గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల చంద్రయ్య మాట్లాడుతూ.. పలు పత్రికలలో ప్రచురించబడిన అబద్ధపు వార్తలు నిందారోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. గ్రామంలోని ఒక వర్గానికి చెందిన కొందరు గ్రామస్తులు అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. 100 రోజుల పనిదినాలలో పోచాలు విధుల్లో లేనప్పటికీ, హాజరు కాని కూలీలను హాజరైనట్లు చూపించి ప్రభుత్వ డబ్బులు దుర్వినియోగం చేశాడని చెప్పడం ఎంతవరకు వాస్తవమన్నారు. ఇద్దరిపై వస్తున్న ఆరోపణలపై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపు శంకర్ రెడ్డి, టీఎం గ్రామ శాఖ అధ్యక్షుడు రామంచ ప్రవీణ్, వార్డు సభ్యుడు పిట్టలు మల్లేశం, పార్నంది దేవయ్య, కల్వల రవి, గోపు మహిపాల్ రెడ్డి, పోచాలు, అంతడుపుల మహేష్, పాల్గొన్నారు.

## బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీలు




**ప్రజాపక్షం/కరీంనగర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ), ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌక్ వద్ద బండి భగీరథని అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ బండి భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా బండి సంజయ్ తనయుడికి కొమ్ము కాస్తూ ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తున్నట్టు ప్రత్యక్షంగా కనిపిస్తుందన్నారు. అధికార బలంతో తమ కొడుకు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం బండి సంజయ్ చేస్తున్నారని, అధికార అహంకారంతో మహిళల భద్రతను బండి సంజయ్ తాకట్టు పెడతారా అని ప్రశ్నించారు. దేశంలో చట్టాన్ని, మహిళా భద్రతను కాపాడాల్సిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇంట్లోనే చట్టాన్ని ఉల్లంఘించడం సమాజానికి ఏం సందేశాన్నిస్తున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బండి సంజయ్ అనుచరుల నుండి బెదిరింపులు వస్తున్నాయని, రక్షణ కల్పించాలని, సమగ్ర విచారణ జరిపించాలని లేని యెడల డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం బోగేష్, గట్టు ఆకాష్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, రాకేష్, సందేశ్, నాయకులు సన్నీ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులు అశోక్, అరవింద్ నాయకులు విజయ్, చందు, సిన, నితిన్ కుమార్, ఉప్పునూటి లక్ష్మి పాల్గొన్నారు.

# తక్షణమే బండి భగీరథను అరెస్ట్ చేయాలి

### నైతిక బాధ్యతగా బండి సంజయ్ రాజీనామా చెయ్యాలి



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** మహిళల భద్రత, అత్యాచారాల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని బీఆర్ఎస్ మహిళా నేత, మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ మహిళా నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై అత్యాచారం ఆరోపణలు వస్తుంటే, పోలీస్ శాఖ విచారణ చేపట్టి, కేసులు నమోదు చెయ్యకపోవడం అత్యంత విచారకరం అన్నారు. అటు దేశంలో బిజెపి,రాష్ట్రం లో కాంగ్రెస్ పాలనలో మహిళల రక్షణ ప్రశ్నర్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలో పెరిగిపోయిన అత్యాచారాలు,హత్యాల నివారణ చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, హోమ్ శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర మహిళలతో పాటుగా,విదేశీ మహిళపై కూడా అత్యాచారం జరిగిన ఉదంతాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళలు సురక్షితంగా బతికే హక్కు కోల్పోయిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అసమర్థత పాలనే రాష్ట్రంలో మహిళలపై హింస పెరగడానికి కారణం అని భావిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం కాదు,ముందు వారి మాన,ప్రాణాలు కాపాడెందుకు పటిష్ట రక్షణ వ్యవస్థ, చట్టాల కఠిన అమలుపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. హైదరాబాద్ నగరంలో ఓ మహిళా పోలీస్ అధికారిని అండర్ కవర్ ఆపరేషన్ లో భాగంగా అర్ధ రాత్రి మాఫ్టీలో వెళ్ళి రోడ్డుపై నిలబడితే, 40 మంది పోకిరిలు ఆమెను వేధించడానికి ప్రయత్నించి, అసభ్యంగా ప్రవర్తించిన తీరును చూసైనా సామాన్య మహిళల పరిస్థితి ఎంటో రాష్ట్ర ప్రభుత్వం అంచనా వెయ్యకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం కు నిదర్శనం అన్నారు. ఇక బిజెపి పాలనలో సాక్ష్యత్తు కేంద్ర మంత్రులు ఎమ్మెల్యే లే మహిళలపై అసభ్యకరంగా మాట్లాడ్డం చూస్తూనే ఉన్నామని, ఉత్తర భారతదేశంలో అత్యాచారాలను అదుపు చెయ్యడంలో కేంద్ర ప్రభుత్వం, మోదీ అమిత్ షా విఫలం అయ్యారని ఆరోపించారు. బిల్కిస్ బానో కేసులో నిందితుల విడుదల వంటి అంశాల్లో బిజెపి వైఖరి స్పష్టం అయ్యిందని గుర్తు చేశారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ను అరెస్ట్ చెయ్యడం లో జాప్యం ఎందుకని విజయలక్ష్మి ప్రశ్నించారు.తక్షణమే భగీరథ్ ని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, బండి సంజయ్ స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చెయ్యాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ ఛైర్ పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్, లక్ష్మీ పూర్ సర్పంచ్ కవిత,మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు, మాజీ కౌన్సిలర్ శ్రీలత,బీఆర్ఎస్ మహిళా నాయకులు పట్నం అనురాధ, బండపెల్లి మల్లీశ్వరి,తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అంతరాయాలకు అడ్డుకట్ట

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలోని ఆసిఫాబాద్ సర్కిల్‌లో విద్యుత్ వ్యవస్థ బలోపేత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఉత్తమ్ జాడే సూపరింటెండింగ్ ఇంజనీర్,ఆసిఫాబాద్ తెలిపారు.ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో సింగిల్ ఫేజ్ ఏబీ స్విచ్‌లు పెట్టినామని,దీని ద్వారా గ్రామాలలో ఎక్కడైన అంతరాయం ఏర్పడితే లైన్ మొత్తం విద్యుత్ సరాఫరా నిలపకుండా కేవలం సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిలిపి మిగతా ప్రాంతం అంత విద్యుత్ సరఫరా ఉంటుందని ఏబీ స్విచ్‌లు పెట్టడం వలన అంతరాయం ఒకే పరిధికి మాత్రమే పరిమితం అవుతుందని తెలిపారు . అలాగే త్రిఫేజ్ లైన్లలో కూడా ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ అధునాతన సాంకేతికత అమలుతో గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గినాయని, వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు.

**ఏబీ స్విచ్‌ల ఉపయోగం :** విద్యుత్ లైన్లలో సాంకేతిక లోపాలు, చెట్ల కొమ్మలు తగలడం, భారీ వర్షాలు, ఈదురు గాలులు వంటి కారణాలతో ఏర్పడే అంతరాయాలను తక్షణమే గుర్తించి, సమస్య ఉన్న ప్రాంతానికి మాత్రమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు నిరాటంకంగా విద్యుత్ అందించడానికి ఏబీ స్విచ్‌లు ఎంతో కీలకంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

**వినియోగదారులకు చేకూరే ప్రధాన ప్రయోజనాలు :**

**నిరంతరాయ విద్యుత్ సేవలు:** గతంలో చిన్న లైన్ ఫాల్ట్ వచ్చినా మొత్తం గ్రామం లేదా ఫీడర్ పరిధిలోని కాలనీలన్నింటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. ప్ర స్తుతం ఏబీ స్విచ్‌ల వల్ల సమస్య ఉన్న ప్రాంతంలో మాత్రమే సరఫరా నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతుంది.

**త్వరితగతిన లోపాల గుర్తింపు:** ఫాల్ట్ ఎక్కడ ఏర్పడిందో సులభంగా గుర్తించి మరమ్మతు పనులు వేగంగా చేపట్టే అవకాశం ఏర్పడింది.

**ట్రిప్పింగ్ సమస్యలకు తగ్గింపు :** తరచూ ఎదురయ్యే ట్రిప్పింగ్ సమస్యలు గణనీయంగా తగ్గి విద్యుత్ నాణ్యత మెరుగుపడుతోంది.

**సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం:** మరమ్మతు పనుల సమయంలో విద్యుత్ నియంత్రణ సులభమై సిబ్బంది భద్రత మరింత పెరుగుతోంది

**వ్యవస్థ సామర్థ్యం పెంపు :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టంగా ,మెరుగ్గా మారుతోంది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్ఈ తెలిపారు.వినియోగదారుల సంతృప్తి,వారి సౌకర్యార్థం ఎన్నో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అత్యవసర విద్యుత్ సమస్యల ఫిర్యాదుల కోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912లో సంప్రదించాలని కోరారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** గ్రామాలలో సారా తయారు చేయడం అమ్మడం నిషిద్ధం, యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచాలని ఎక్సైజ్ సిఐ రంగ స్వామి పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎం.ఏ. రజాక్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ దస్తురాబాద్ మండలంలోని మున్యాల్ తండా, ఎర్రగుంటపల్లి గ్రామాలలో గుడుంబా స్థావరాలపై ప్రత్యేక దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో మొత్తం 25 లీటర్ల గుడుంబా, 700 లీటర్ల బెల్లం పానకం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో మున్యాల్ తండాకు చెందిన దారంపోతు చందు, శిలావత్ మారోని, బడావత్ కిషన్ నాయక్‌లపై కేసులు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీ నిల్వ రవాణా విక్రయాలు చట్ట విరుద్ధమని ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఏసి ఎన్‌ఫోర్స్‌మెంట్ సి.ఐ.గంగారెడ్డి, ఎస్.ఐ. అభిషేకర్, ఎస్.ఐ. సింధు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ బోర్డుల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐఎఫ్పీఎస్,ఐడీపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక డిజిటల్ బోర్డులను గ్రామ సర్పంచ్ చునార్కార్ సతీశ్ (సోను),ఉపసర్పంచ్ దీపక్ ముండె,ఇంచార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులు,అధ్యాపకుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ చునార్కార్ సతీశ్ (సోను) మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు.డిజిటల్ బోర్డుల ద్వారా విద్యార్థులకు సులభంగా, స్పష్టంగా పాఠాలు బోధించవచ్చని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు.విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపకుండా,అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్లు తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.అలాగే వాంకిడి ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య,అనుభవజ్ఞులైన బోధకులు,మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.డిజిటల్ బోర్డుల ద్వారా బోధన మరింత ఆధునికంగా మారి విద్యార్థుల అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పరిశీలించి వాటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్, కిరణ్ కుమార్, తిరుపతి,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ఉపాధి హామీ పనులు పర్యవేక్షించిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని సారండీ గ్రామపంచాయతీ పరిధిలోని నార్లపూర్ గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ మొహర్లే బాపూజీ, ఉపసర్పంచ్ దోడ్డజీ,గ్రామ కార్యదర్శి వెంకటేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామంలో జరుగుతున్న మట్టి పనులు,రోడ్ల అభివృద్ధి,కాలువల నిర్మాణం తదితర పనుల పురోగతిని వారు సమీక్షించి కార్మికులతో మాట్లాడారు. పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి కావాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడే పనులు చేపట్టడం ఎంతో ముఖ్యమని సర్పంచ్ మొహర్లే బాపూజీ తెలిపారు.కార్మికులు పని సమయంలో తాగునీరు, నీడ వంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం



చేపట్టిన ఉపాధి హామీ పనులను పారదర్శకంగా అమలు చేస్తూ గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మెట్ బాపూజీ, సాగర్ వాడ్గరే, సుదాకర్ వడైతో పాటు గ్రామ పెద్దలు, కార్మికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు గ్రామంలో కొనసాగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న రౌతు సంకేపల్లి

### సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు

**ప్రజా పక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని రౌతు సంకేపల్లి గ్రామం గత 8 నెలలుగా రాష్ట్ర గవర్నర్ మార్గదర్శకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అధికారి రౌతు సంకేపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని,ఈ క్రమంలో గ్రామస్తుల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై మార్గదర్శకం చేశారని తెలిపారు. భూమి, పట్టాలు, త్రాగునీరు, రహదారులు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అటవీ భూములపై హక్కులు కలిగి ఉన్న రైతులు మరణించిన సందర్భాలలో వారి కుటుంబ సభ్యుల పేర్లకు ఆ పట్టాలను మ్యూటేషన్ చేసి వారసత్వ హక్కులు కల్పించాలని, సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద,గిరిజన కుటుంబాలకు నిబంధనల ప్రకారం భూ పట్టాలు మంజూరు చేసి శాశ్వత హక్కులు కల్పించాలని, అటవీ భూములపై పట్టాలు ఉన్నప్పటికీ,



అటవీ శాఖ అధికారుల ఆంక్షల వల్ల రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు తమ భూములలో స్వేచ్ఛగా సాగు చేసుకునేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## 10వ తరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** ఇటీవల 10వ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు కాగజ్ నగర్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయని జూన్ 3 వ తేది వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించనున్నట్లు కోర్సు కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు జాడీ దేవాజీ తెలిపారు.కాగజ్‌నగర్, సిర్పూర్ టి, కౌటాల మండలాల విద్యార్థులకు ఈ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అందరూ ఉత్తీర్ణులు కావాలని సూచించారు.కార్యక్రమంలో రాస్‌పల్లి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు దామోదర్,తిరుపతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో డీజేలు పూర్తిగా నిషేధం

### నిబంధనలు ఉల్లంఘిచే డీజే యజమానులపై కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో డీజే సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు. మైక్ బాక్సులు, సౌండ్ సిస్టంల అనుమతి కొరకు స్థానిక ఎస్.డి.పి.ఓ కార్యాలయం నుండి ముందస్తుగా అనుమతి పొందాలని, అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్యం కలిగించే మైక్ బాక్సులు, లౌడ్ స్పీకర్లు, భారీ సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి కూడా అనుమతి లేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం నిషేధించబడిందని తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, ఊరేగింపులు,ఇతర కార్యక్రమాల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు లేదా అధిక శబ్దంతో మైక్ బాక్సులు వినియోగిస్తున్నట్లు గమనిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## పెరుగుతున్న తరుగు దోపిడీ



**ప్రజాపక్షం/చెన్నూరు :** అన్నదాతల పట్ల తరుగు పేరున కొండంపేట అధికారపార్టీ నేత భారీ దోపిడీకి తెరలేపాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా బస్తాకు 5కిలోల మేర కోతలు విధిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు కోటపల్లి మండలంలోని షెట్ పల్లి డీసీఎంఎస్ సెంటరు నిర్వాహకుడిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా గ్రామంలో డీసీఎంఎస్ నిర్వహిస్తూ ప్రతీ ఏటా తరుగు పేరున భారీ దోపిడీ నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు వ్యక్తవుతున్నాయని, ఇటీవలే కురిసిన అకాల వర్షాల కారణంగా అన్నదాతలు పండించిన పంట తడిసిపోవడాన్ని సెంటర్ నిర్వాహకుడు ఆసరాగా చేసుకుని బస్తాకు 5కిలోల కోతలు విధిస్తున్నాడని, రైతులు ఇదేమని నిలదీయగా మిలర్ల ఆదేశానుసారమే కోతలు విదిస్తున్నట్లు నిర్వాహకుడు కల్లిబొల్లి కబుర్లు చెప్తున్నట్లుగా రైతులు పేర్కొంటున్నారు. నిజానికి వడ్ల కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను నేరుగా ప్రభుత్వ గోదాములకే తరలిస్తుండగా, ఈ వ్యవహారంపై మంగళవారం రోజున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అడిషనల్ కలెక్టర్ రాములుకు పిర్యాదు చేశారని, రైతుల పిర్యాదు మేరకు విచారణ నిర్వహించి సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ రాములు పేర్కొన్నారు.

## ఒక కెమెరా 100 మంది సిబ్బందితో సమానం

### రూరల్ సీఐ ఫణిదర్



**ప్రజాపక్షం/తలమడుగు:** శాంతిభద్రతల పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల ఏర్పాటులో ఆదర్శంగా నిలవాలని రూరల్ సీఐ కె. ఫణిదర్ సూచించారు. మంగళవారం కోదడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన 14 సీసీటీవీ కెమెరాలను ఎస్సై రాధికతో కలిసి ఆయన ప్రారంభించారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వీటి ద్వారా గంజాయి రవాణా, రోడ్డు ప్రమాదాలు, నేరాలను నియంత్రించడం సులభమవుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ ప్రియాంక లస్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/తలమడుగు:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని బిఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం తలమడుగు మండల బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని కుటుంబాల రక్షణకే వాడుకుంటున్నాయని, మహిళల రక్షణను విస్మరించాయని విమర్శించారు. భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేసి బాధిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట వెంకటేష్, తోట శ్రీనివాస్, మాదూరి రమాకాంత్, కటకం శ్రీనివాస్, కార్తీక్ రెడ్డి, ఆశన్న యాదవ్, దేవ్ రావు, పునాజీ పల్లవి పాల్గొన్నారు.

## నందిపేట్ హైస్కూల్లో సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం / నందిపేట్:** నందిపేట్ హైస్కూల్లో మంగళవారం సర్పంచ్ లింగం సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. అన్ని తరగతుల విద్యార్థులు ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు. ఉదయం స్నాక్స్ ఇస్తారని అందరు పిల్లలు ఉపయోగించుకోవాలని సూచించారు.

## పెన్షన్ దారుల ఇబ్బందులు

**ప్రజాపక్షం / నందిపేట్ :** వృద్ధులు బీడీ కార్మికులకు ఎక్కడ పింఛన్ ఇస్తున్నారో తెలియని వైనం... ఎండలో ఎక్కడికి వెళ్ళాలో తెలియక అయోమయంలో పెన్షన్ దారులు... పోస్టాఫీస్‌లో ఇద్దరిని నియమించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గతంలో పోస్టాఫీస్ వద్ద నలుగురు సిబ్బంది నియమించి పెన్షన్ ఇచ్చేవారు. ఇప్పుడు గ్రామ పంచాయతీ వద్ద ఇస్తున్నారు. రాజ్‌నగర్ నుండి గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లడానికి సుమారు అరగంట సమయం పడుతుంది. ఈ ఎండలో అక్కడికి వెళ్ళేసరికి ఎక్కువ సంఖ్యలో జనం ఉండడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

## బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** పోక్సో కేసు నిందితుడు అయిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌ను తక్షణమే అరెస్టు చేయాలని మోర్తాడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మోర్తాడ్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడు అనడం హాస్యాస్పదం సిట్ విచారణ పేరిట నిందితుణి తప్పించే ప్రయత్నం చేస్తున్న సర్కారు మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగితే మూడు నెలల వరకు ఎందుకు ఫిర్యాదు తీసుకోలేదు..? రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ల మధ్య ఫెవికాల్ బంధం.. అందుకే నిందితుడిని కాపాడుతున్నారు. బాధితురాలిపైనే ఎదురు కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గం.. చట్టం తన పని తాను చేయాలి. కేంద్ర మంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడు అనడం హాస్యాస్పదం అని ఏలియా ఆరోపించారు. ఒక మైనర్ బాలికపై డ్రగ్స్, మద్యం ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా, పోలీసులు మూడు నెలల పాటు ఫిర్యాదు తీసుకోకుండా తాత్సరం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని ఆరోపించారు. పోక్సో చట్టం ప్రకారం మైనర్ బాలిక చెప్పేది వేదం అని, అటువంటి కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి .. నిందితుడు ఆమెపైనే తిరిగి హనీ ట్రాప్ పేరుతో కేసు పెట్టడం దారుణమని అన్నారు. మైనర్ బాలిక హనీ ట్రాప్ చేస్తుందా..? అని ఆయన ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే బండి సంజయ్ తన పలుకుబడి ఉపయోగించాడని అర్థమవుతోందని అన్నారు. అందుకే ఒక కేంద్ర మంత్రి కొడుకు పై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని, పొద్దున లేస్తే కేసీఆర్ కుటుంబం మీద, కేటీఆర్ మీద, హరీష్ రావు, మీద విషం చిమ్మే బండి సంజయ్, తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇతరుల వ్యక్తిగత విషయాలను రాజకీయం చేసే సంజయ్, ఇప్పుడు తన కొడుకుపై వచ్చిన ఈ పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేసి తన నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరత్‌ను వెంటనే అరస్టు చేయాలి. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తి స్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ పిఎసిఎస్ చైర్మన్ కల్లెం అశోక్, జిల్లా నాయకులు గోపి డి.సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ అశోక్, గంధం మహిపాల్, చిన్నారెడ్డి, మహేందర్, గనసాయి, సురేందర్ పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై సిఎం సమీక్ష



**ప్రజాపక్షం/నిజామాబాద్:** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లు, వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు వీసీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయి చైతన్య అధికారులు పాల్గొనగా సిఎం మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో జిల్లా మొదటిస్థానంలో ఉందని, మొక్కజొన్న కొనుగోలు సైతం 88శాతం పూర్తయిందని సిఎం దృష్టికి తెచ్చారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నామని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలుంటే తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి, పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీన్, అరవింద్‌రెడ్డి, డీఆర్‌డీఓ సాయన్న, మార్క్‌ఫెడ్ డీఎం క్రాంతి, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగుబాయి, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాస్, రవాణాశాఖ డీటీసీ దుర్గాప్రమీల, ఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మేరు కార్పొరేషన్ ఏర్పాటు కల నెరవేరింది

### సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి , కార్పొరేషన్ చైర్మన్ వెంకట్‌రాజం





**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గత 20 సంవత్సరాలుగా మేరు కులానికి కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వాలకు ప్రధాన డిమాండ్‌గా విన్నవించుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేరు కులానికి కార్పొరేషన్ ప్రకటించటంతో మేరు కులస్తుల కల నెరవేరిందని చైర్మన్ సంఘ వెంకట్‌రాజం, వైస్‌చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీ నారాయణలు అన్నారు. మేరు భవనంలో నూతనంగా నియమించబడిన చైర్మన్, వైస్ చైర్మన్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్‌రావు సభ అధ్యక్షత వహించగా వెంకటరాజం మాట్లాడారు. మేరు కులానికి ఫెడరేషన్ ఏర్పాటు చేస్తూ 50 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు యావత్ రాష్ట్ర మేరు కులస్తుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కరెంట్ వసతిని మేరు కులవృత్తి దుకాణాలకు కూడా వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం బట్టలు కుట్టించే ప్రతి విభాగంలో యూనిఫాంలలో కాంట్రాక్ట్‌లను మేరు కులస్తులకు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. దీనిపై చైర్మన్ స్పందించి మూడు డిమాండ్లు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్‌రావుతో పాటు నగర మేరు సంఘం అధ్యక్షులు వెన్ను దేవానంద్, చంద్రకాంత్, రాజేశ్వర్, నర్సింలు, పాండు, సురేష్, అరుణ్ చంద్, శివకుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో రెమిడియల్ ఎడ్యుకేషన్ డే



**ప్రజాపక్షం/ నేరడిగొండ:** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు రెమిడియల్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ .. సప్లమెంటరీ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. గత పది రోజులుగా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అధ్యాపకులచే ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వాడుకొని పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సురేష్, నాగారావు పాల్గొన్నారు.

## మెడిటేషన్‌తోనే ప్రశాంతత

### డాక్టర్ సందీప్



**ప్రజాపక్షం/ ఉట్నూర్:** ఒత్తిడి లేని జీవితం కోసం ప్రతి ఒక్కరూ మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని డాక్టర్ జాదవ్ సందీప్ సూచించారు. మంగళవారం ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, మంచి అలవాట్లు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు ధనుంజయ, జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**ప్రజాపక్షం/మావల:** ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలించి రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద కోతలు ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రైవేట్ గోదాములను వినియోగించుకోవాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ చిత్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి తొలిమెట్టు

### కలెక్టర్ రాజర్షి షా

**ప్రజాపక్షం/మావల:** ఓటమి విజయానికి సోపానం వంటిదని, విద్యార్థులు నిరాశ చెందకుండా పట్టుదలతో చదివి విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం భుక్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి సప్లిమెంటరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, లోపాలను సరిదిద్దుకుని చదివితే ఖచ్చితంగా విజయం సాధిస్తారని ధైర్యం చెప్పారు. విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసులు, అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన

**ప్రజాపక్షం / భైంసా :** భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విధ్యార్థుల కోసం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణ మరియు సమాజం పట్ల బాధ్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోయకరంగా నిలిచింది. కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా వ్యవహరించిన డాక్టర్ కోసారి సంతోష్ డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, వాటి దుష్ప్రభావాలు ఎంత తీవ్రమై ఉంటాయో వివరించారు. అలాగే డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలపునిచ్చారు. అదే విధంగా కళాశాల యోగా గురువు డాక్టర్ కె.రఘునాథ్ రసాయన శాస్త్ర సహాయ ఆచార్యులు యోగాసనాల ప్రాముఖ్యత, శారీరక మానసిక ఆరోగ్యంపై యోగా చూపే ప్రభావం, జీవనశైలి వ్యాధులను యోగా ద్వారా ఎలా నియంత్రిచవచ్చో విద్యార్థులకు ప్రదర్శనలతో సహా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కరొల్ల బుచ్చయ్య మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరండి ఉండి విద్య క్రమశిక్షణ, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పవన్ కుమార్, డా॥భీంరావు, యు.రవికుమార్, డాక్టర్ శంకర్, ఏ. రాజు, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ నివేద, డాక్టర్ కల్పనర, శ్రావణి, దివ్య రామ్మోహన్, రాజయ్య, ఏ శ్రీనివాస్ అబ్దుల్లా, మజార్, పసి, ఇమ్రాన్, ఉజ్మా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో గ్రామాలకు ఆర్‌టిసి బస్సు సేవలు ప్రారంభం

**ప్రజాపక్షం / బోథ్ :** అనేక సంవత్సరాల నుంచి మారుమూల ప్రాంతాల ప్రయాణికుల అసౌకర్యాన్ని ఎం.ఎల్.ఏ. అనీల్ జాదవ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యేఅనీల్ జాదవ్ ఉన్నాధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఇచ్చోడ, సిరికొండ, తాంసి, సొనాల మండలాల్లోని మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. బస్సు సేవలు నేటి నుంచే ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యేతెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణం కొమురం భీం చౌరస్తా వద్ద గల శ్రీశ్రీశ్రీ పంచముఖి వీరాంజనేయ హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎం.ఎల్.ఏ. వెడ్మ బొజ్జు పటేల్, ఎం.ఎల్.ఏ. హనుమాన్ ఆలయంలో పంచముఖ హనుమాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పంచముఖి హనుమాన్ విగ్రహమూర్తులకు ఉదయం పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగింది, రుద్రహోమం, పంచామృత అభిషేకం, భక్తులచే హనుమాన్ చాలీసా పటించడం జరిగింది. తదనాంతరం ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం మౌనిక మహేందర్ భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అదనంగా బస్తాకు డబ్బులు ఇవ్వాలంటూ లారీ డ్రైవర్ల నిర్వాకం

### అంతట ఇస్తున్నారంటూ సొసైటీ సిబ్బంది సపోర్ట్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఆరుంగాలం పండించిన పంట ఒక్కెత్తు. పండించిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మడం మరో సమస్యగా మారింది. ఇదేంటి ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కదా ? అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే రాష్ట్ర మంత్రులు నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ సైతం రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తుంటే, కిందిస్థాయి అధికారులు మాత్రం రైతు గోడును పట్టించుకున్న పాపాలు పోవటం లేదు. రైతు హార్వెస్టర్ ద్వారా కోసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కల్లాలలో పోసినప్పటి నుండి ధాన్యం రైస్‌మిల్లులకు చేరే వరకు ఎప్పుడు ఎవరు వచ్చి ఏమంటారోనని బిక్కుబిక్కుమంటూ రైతు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. అధికారులు మాత్రం రైతులకు ఇబ్బంది జరగవద్దు కొనుగోలు కేంద్రాలలో వెంటనే తూకం వేస్తూ రైస్‌మిల్లులకు తరలించాలని ఆదేశాలిస్తున్న సెంటర్ నిర్వాహకులు మాత్రం వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారని చెప్పాలి. లారీల కొరత ఉంది. హమాలీ కూలీలు దొరకడం లేదంటూ నెలల తరబడి కల్లాలలోనే ధాన్యం ఉండే పరిస్థితి నెలకొంది. ఎట్టకేలకు నెంబర్ వచ్చిన హమాలీలను మెప్పిస్తే తప్ప వారు తూకం వేయడానికి రారు. వాళ్లను మెప్పించి ఒప్పిస్తే తూకం వేసిన అనంతరం లారీల కొరత ఉందంటూ హమాలీ, లారీ ట్రాన్స్‌పోర్ట్ కాకుండా ఒక్కో బస్తాకు లారీ డ్రైవర్‌కు అదనంగా 35 రూపాయలు ఇస్తానంటేనే వస్తానంటున్నాడని, ఇకపై మీ ఇష్టమంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఒకరో ఇద్దరో వెళ్లి ఇదేంటని ప్రశ్నిస్తే మీ ఇష్టం లారీ డ్రైవర్ వేరే గ్రామానికి వెళుతానని అంటున్నాడు. అదనంగా ఇస్తే లోడ్ చేస్తారట అంటూ రైతులను మోసం చేస్తున్నారు. ఇదంతా ఒకే అయితే తూకంలో సన్నాలకు ఒక్కో సెంటర్‌లో ఒక్కి విధంగా 41.500 గ్రాముల నుంచి 41.700 గ్రాముల ధాన్యం తూకం వేస్తూ కూడా తరుగు ఉందంటూ రైతులకు ఫోన్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మీరు పంపిన లోడ్ లో వెయిట్ లాస్ వచ్చింది. అదనంగా క్వింటాలుకు 35 కిలోలు కట్ చేస్తామని లేదంటే తిరిగి పంపిస్తామని చెప్పటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో సెంటర్ నిర్వాహకులతో ఫోన్ మాట్లాడించటం చివరకు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఎంతో కొంతకు భేరం కుదుర్చుకోవటం జరుగుతుంది. మీరు పంపిన ధాన్యం బాగా లేదు.



## సహాయార్థులకు నా వంతు సేవచేయడమే లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** సహాయార్థులకు తన వంతు సాయపడడం, అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో తన 68వ జన్మదిన వేడుకలను నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం ప్రతినిధి కర్క రమేష్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌పై వారి ఉదార దానశీలతపై పాట రచించి పాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జీవిత లక్ష్యం సహాయార్థులకు సహాయపడడం, తనను నమ్మిన ప్రజలకు న్యాయం చేయటం లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. విలేకరుల ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూంల విషయమై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వంతో తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో గడిచిన రెండున్నర ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో కానీ, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గాని ఒక్కటంటే ఒక్కటి డబుల్ బెడ్ రూం అర్హులకు అందించని నియోజకవర్గం అంటే అది నిజామాబాద్ అన్నారు. నిజామాబాద్ విలేకరులకు ఇంటి స్తలాలను ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వానికి ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని జర్నలిస్టుల ప్లాట్లు అందించే దిశగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా కార్యదర్శి స్రవంతి రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, సుభాష్, రాజ్ కుమార్, పలు పత్రికల ప్రతినిదులు, విలేకరులు పాల్గొన్నారు.




## ఇసుక అక్రమ రవాణాపై చీత ఫోర్సు మెరుపు దాడులు

### రెండు భారీ లారీలు పట్టివేత పోలీసు కమిషనర్ వెల్లడి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** అక్రమ ఇసుక తవ్వకాలు జరగడం వల్ల భూగర్భ జలాలు స్థాయి తగ్గిపోవడం, వ్యవసాయ భూములపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. మంగళవారం నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, మైనింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు ఆర్మూర్ మోర్తాడ్ ప్రాంతాలలోపోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సిసిఎస్ ఏసిపి ఇన్‌చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్సు సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించింది. చీత ఫోర్సు బృందం రహస్య సమాచారం మేరకు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇసుక లారీలను గుర్తించిన పోలీసులు వెంటనే వాటిని అడ్డుకుని తనికీ చేశారు. తనికీల్లో రెండు 14 టైర్ల భారీ వాహనాల్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, రవాణా పత్రాలు లేదా మైనింగ్ సంబంధిత డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లు, సంబంధిత వ్యక్తుల వివరాలను నమోదు చేసుకొని, పట్టుబడిన లారీలను తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత మోర్తాడ్, ఆర్మూర్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించారు. అనదికారికంగా ఇసుక తవ్వకాలు జరగడం వల్ల భూగర్భ జలాల స్తాయి తగ్గిపోవడం, వ్యవసాయ భూములపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎవరైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో కూడా ప్రత్యేక బృందాలతో చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో తనికీలు మరింత ముమ్మరం చేయనున్నట్టు తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్టు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా పోలీసు హెల్ప్ లైన్‌కు సమాచారం అందించి సహజ వనరుల సంరక్షణలో మీ పాత్ర పోషిస్తూ, పోలీసులకు సహకరించాలన్నారు.




## కొనసాగుతున్న.. సమ్మర్ కోచింగ్ తరగతులు

**ప్రజాపక్షం/బాల్కొండః** జడ్పీహెచ్‌ఎస్ బాల్కొండలో నిర్వహిస్తున్న రెండవ రోజు సమ్మర్ క్యాంపులో భాగంగా జడ్పీహెచ్ఎస విద్యార్థులకు యోగ, శాస్త్రీయ నృత్యం, కంప్యూటర్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించామని రెండవ రోజు క్యాంపును పరిశీలించడానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లలిత పరిశీలించి విద్యార్థులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో యోగా మాస్టర్‌గా అశోక్, డ్యాన్స్ మాస్టర్‌గా జైకిషన్, కంప్యూటర్ మాస్టర్‌గా శ్రీనివాస్, సీఆర్‌పీలు ప్రభాకర్, సుమలత పాల్గొన్నారు.

## బండి సంజయ్ కొడుకును వెంటనే అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/బాల్కొండః** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రవీన్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనర్ బాలికలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కేంద్ర మంత్రి కొడుకును ఇంతవరకు అరెస్ట్ చేయలేదని ఆయన విమర్శించారు. పోస్కో కేసు నమోదైన చర్యలు తీసుకోకపోవటం భావ్యం కాదన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఇఫ్తేఖార్, డాక్టర్ ప్రసాద్‌గౌడ్, నారాయణ, బాలరాజేశ్వర్, సయ్యద్ ఫయాజ్, ప్రసాద్, లక్ష్మీ నారాయణ, ఎస్.ప్రసాద్, కన్న పోశెట్టి, షేక్ రహీమొద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవరించిన కలెక్టర్

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజాపక్షం / భైంసా :** భైంసా మున్సిపల్ కోఅప్షన్ ఎన్నిక వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించడమేనని ఎం.ఎల్.ఏ. పవార్ రామారావు పటేల్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మెన్ తూమోల్ల దత్త్రాత్రి తో పాటు బిజేపి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు సోమవారం అర్ధరాత్రి నుండి ఆందోళన చేపట్టి నిరాహార ధీక్షకు పూనుకున్న సందర్భంగా వారికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మెన్ తూమోల్ల దత్త్రాత్రి కోఆప్షన్ ఎన్నిక జరుపుతామని సోమవారం కలెక్టర్ చెప్పగా ఆయన అనుమతితోనే 12వ తేదీన ఎన్నిక జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ తెలియజేసినప్పటికీ, రాత్రివేళ కో ఆప్షన్ ఎన్నిక రద్దు అయినట్లు వాట్సాప్ మెసేజ్ పంపడం సరికాదన్నారు. ఎన్నిక ఎందుకు వాయిదా వేశారో తెలియజేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌పై ఉందన్నారు. ఎన్నిక వాయిదా వేశారంటే అధికారులు ఎం.ఐ.ఎం.కు ప్రభుత్వానికి వత్తాసు పలకడమేనన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్, అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంపై హైకోర్టుకు వెళ్ళనున్నట్టు చెప్పారు. అవసరమైతే ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించిన తీరుపై అసెంబ్లీలో మాట్లాడతానన్నారు. ఎన్నిక నిర్వహించే వరకు కౌన్సిలర్లు చైర్మెన్ అక్కడే బైఠాయిస్తారని వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు బైంసా మున్సిపాలిటీని పాలించిన ఎం.ఐ.ఎం. పార్టీకి ఇంకా అధికార దాహం వీడలేదన్నారు. ప్రజలు తమకు అధికారమిస్తే ఎం.ఐ.ఎం. పార్టీ ఓర్వలేకనే కుట్రలకు పాల్పడుతుందన్నారు. ధీక్షలో మున్సిపల్ చైర్మెన్ తూమోల్ల దత్త్రాత్రి , వైస్ చైర్మెన్ తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. వీరు చేపడుతున్న ధీక్షకు పెద్ద మొత్తంలో ప్రజలు సంఘీభావం ప్రకటించారు.



